# ప్రజాజ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 1 | ఏప్రిల్ | 2024 | పేజిలు : 5




చేతులు మారుతున్న కోట్లాది రూపాయలు

యువతను లక్ష్యంగా చేసుకుంటున్న నిర్వాహకులు

అప్పుల ఊబిలో యువత

కొరవడుతున్న పోలీస్ నిఘా



## జోరుగా క్రికెట్...
# బెట్టింగ్స్



ప్రతి ఏడాది జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు బెట్టింగ్ ముఠాలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.. ముఖ్యంగా యువతకు క్రికెట్ పై ఉన్న క్రేజ్ ను క్యాష్ చేసుకునేందుకు మ్యాచ్ లపై పందాలు వేస్తున్నారు. ఏరోజుకారోజు వివిధ జట్ల మధ్య జరిగే మ్యాచ్ కు పెద్ద మొత్తంలో బెట్టింగ్ జరుగుతుంది.

● 2 లో

# ఆర్య వైశ్యుల అభ్యున్నతే తమ లక్ష్యం

5లో

ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్



బడిలో వికసించాల్సిన చిన్నారి పువ్వులు బట్టీల్లో వాడుతున్నాయి..

వలస కూలీలకు వసతులేవి..! పట్టించుకునే వారేరి..?

అక్రమ వ్యాపారం చేయిస్తూ పాపాన్ని మూటగట్టిస్తున్నారు..

మసిబారుతున్న బ్రతుకులకు ముగింపు ఎప్పుడు.?

## ఇటుక బట్టీల్లో...
# మగ్గుతున్న బాలభారతం

2 లో

■ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి / అశ్వాపురం, ప్రజాజ్యోతి

వెట్టిచాకిరి చట్టవిరుద్ధం, అమానవీయం, ఆక్షేపనీయం. పేదరికం వెక్కిరిస్తున్న భారతదేశంలో బాల కార్మిక వ్యవస్థ నిత్యం పెరుగుతూనే ఉంది. డిజిటల్ యుగంలో మిలియన్ల బడుగు, బలహీన వర్గాలకు విద్యా అందడం లేదు. అధిక జనాభా, మనుషుల అక్రమ రవాణా, ఇంటి చాకిరీ పనులతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంటికి సంబంధిత సేవలకు బాలల్ని వినియోగించడం సర్వసాధారణం అయిపోయింది. ప్రపంచవ్యాప్తంగా 18 మిలియన్ల నిరుపేదలు బానిసలు వలె ఇటుక బట్టీలు, కార్పొరేట్ పరిశ్రమలు, గ్లాస్ వేర్ ఉత్పత్తి క్షేత్రాలు పలు తయారీ కేంద్రాలలో అతి ప్రమాదకర వాతావరణంలో పని చేస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా బడా బాబులుగా చలామణి అవుతున్నవారు పేదలకు డబ్బులు ఎరచూపి కుటుంబాలను బంధించి శ్రమ దోపిడీ చేయడం అవుతుంది. పట్టణ ప్రాంతాలే కాకుండా ఏజెన్సీ భారతంలో కూడా ఈ చాకిరి వ్యవస్థ కొనసాగుతూనే ఉందని అనడంలో అతిశయోక్తి లేదు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ రోహిత్ రాజు



5లో




## 'విజిల్' కొడితే...
# అక్రమాల ఆట కట్టినట్టే...

సి- విజిల్ యాప్‌తో నిఘా

ఫిర్యాదు వెళ్లిన 100 నిమిషాల్లోనే చర్యలు

**అశ్వారావుపేట, మార్చి 31, ప్రజాజ్యోతి:** ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. లోక్‌సభతోపాటు 4 రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల పోలింగ్‌కు తేదీలు విడుదల అవ్వటంతో పార్టీలు ప్రచారాలను ముమ్మరం చేశాయి. వీధి, వాడ, గ్రామం, పట్టణం అనే తేడా లేకుండా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ నాయకులు శక్తియుక్తులను చూపనున్నారు. ఎన్నికలు అంటేనే డబ్బు, మద్యం, బహుమతులు చేతులు మారుతూనే ఉంటాయి. అయితే ఎన్నికల సంఘం, అధికారులు.. ఇలాంటి ప్రలోభాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం, పోలీసులతో కలిసి అన్ని రకాల చర్యలు చేపడుతుంటారు. ఇక మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నికల సంఘం కూడా టెక్నాలజీని అందిపుచ్చుకుంటోంది. ఈ క్రమంలోనే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు.. ఓటర్లను డబ్బు, మద్యం, బహుమతులతో ప్రలోభపెట్టకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే ఎన్నికల అక్రమాలపై

మిగతా 2 లో..

# ఇటుక బట్టీల్లో మగ్గుతున్న బాలభారతం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి/అశ్వాపురం, ప్రజాజ్యోతి

వెట్టిచాకిరి చట్టవిరుద్ధం, అమానవీయం, ఆక్షేపనీయం. పేదరికం వెక్కిరిస్తున్న భారతదేశంలో బాల కార్మిక వ్యవస్థ నిత్యం పెరుగుతూనే ఉంది. డిజిటల్ యుగంలో మిలియన్ల బడుగు, బలహీన వర్గాలకు విద్యా అందడం లేదు. అధిక జనాభా, మనుషుల అక్రమ రవాణా, ఇంటి చాకిరీ పనులతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంటికి సంబంధిత సేవలకు బాలల్ని వినియోగించడం సర్వసాధారణం అయిపోయింది. ప్రపంచవ్యాప్తంగా 18 మిలియన్ల నిరుపేదలు బానిసలు వలె ఇటుక బట్టీలు, కార్పొరేట్ పరిశ్రమలు, గ్లాస్ వేర్ ఉత్పత్తి క్షేత్రాలు పలు తయారీ కేంద్రాలలో అతి ప్రమాదకర వాతావరణంలో పని చేస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా బడా బాబులుగా చలామణి అవుతున్న వారు పేదలకు డబ్బులు ఎరచూపి కుటుంబాలను బంధించి శ్రమ దోపిడీ చేయడం అవుతుంది. పట్టణ ప్రాంతాలే కాకుండా ఏజెన్సీ భారతంలో కూడా ఈ చాకిరి వ్యవస్థ కొనసాగుతూనే ఉందని అనడంలో అతిశయోక్తి లేదు. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు, బిజి కొత్తూరు, సీతారాంపురం ప్రాంతాలలో వెట్టి చాకిరి వ్యవస్థకు పునాదులు బలంగా ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఒడిస్సా రాష్ట్రంలోని గంజాం, కెందుజార్, రాయగడ, కలహండి జిల్లాల నుండి సుమారు 250 కుటుంబాలను తీసుకువచ్చి అక్రమ వ్యాపారాలు చేయిస్తున్నారు. దీంతో వారి కుటుంబాలలోని చిన్నారుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. బడిలో వికసించాల్సిన చిన్నారి పువ్వులు బట్టీల్లో మాడి మసిబొగ్గుగా మారడం బాధాకరం.

### మూన్నాళ్ల ముచ్చటగా బాలవికాస కేంద్రాలు

అశ్వాపురం మండలంలోని బిజి కొత్తూరు, సీతారాంపురం, గొందిగూడెం, ఎస్సీ బంజర గ్రామాలలో 80 ఇటుక బట్టీలలో 220 మంది పిల్లలు మట్టిలో ఆడుకోవడం, తల్లిదండ్రులతో పాటు పనిచేయడం జరుగుతుందని గుర్తించిన ఐసిడిఎస్, ఐసిపిఎస్, లేబర్ డిపార్ట్ మెంట్, పోలీస్ అధికారులు 2020 జనవరిలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వ్యాపారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నిర్వాహకుల సమక్షంలో కార్మికుల పిల్లలకి తప్పని సరిగా బాల వికాస కేంద్రాలు ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయాలని నిర్ణయాలు తీసుకొని తీర్మానించుకోవడం జరిగింది. కానీ ఇంతవరకు పిల్లలకి బాలవికాస కేంద్రాలు ఏర్పాటు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం పట్ల బాలల చట్టాలను విస్మరించిన వాళ్లే అవుతున్నారు. ఈ విషయం అప్పట్లో చర్చనీయాంశంగా మారి బాలల భవిష్యత్తు మెరుగుపడుతుందని సమాజం భావించింది. కానీ ఆ బాలల వికాస కేంద్రాలు నేటికీ వికసించకపోవడం పట్ల అధికారులే స్పందించాలి.



### ఉన్నత అధికార యంత్రాంగం స్పందించాలి..

ఇటుక బట్టీల్లో ఆకలి కోరల్లో బతుకులు ఈడుస్తున్న అభాగ్యులు మరో మార్గం తోచని దుస్థితిలో వెట్టి చాకిరి విష వలయంలో చిక్కి బతుకుని బుగ్గిపాలు చేసుకుంటున్నారు. పని ప్రదేశంలోనే చాపంత భూమిలో గుడారాలు వేసుకొని బతుకు జీవుడా అంటూ కాలం వెళ్ళబోస్తున్నారు. పిల్లల భవిష్యత్తుని తీర్చిదిద్దాల్సిన తల్లిదండ్రులే ఆర్థిక స్థోమత లేక మట్టిలో బుగ్గిపాలవుతున్నారు. ఇదంతా స్థానికంగా ఉన్న అధికారులకు తెలిసిన అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోరు. మామూళ్ల మత్తులో జోగుతున్న కొందరు అవినీతి అధికారులు పత్రికల్లో వార్తలు రాగానే తేలు కుట్టిన దొంగల వ్యవహరించడం పరిపాటిగా మారింది. అశ్వాపురం కేంద్రంగా జరుగుతున్న ఇటుక బట్టీల వ్యాపారం పై ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే ఎన్నో విషయాలు బహిర్గతం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:

నిబంధనలకు విరుద్ధంగా నిషేధించిన ఇసుక ర్యాంపుల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి పై ఆదివారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ములకలపల్లి ఎస్సై రాజమౌళి తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి రామచంద్రాపురం శివారులోని పాములేరు వాగునుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి వాగునుంచి అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని దేవల్ల శివ, పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమ ఇసుక, మట్టి తొలకలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జోరుగా క్రికెట్ బెట్టింగ్స్

బూర్గంపహాడ్, మార్చి 31, ప్రజాజ్యోతి

ప్రతి ఏడాది జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు బెట్టింగ్ ముఠాలకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి.. ముఖ్యంగా యువతకు క్రికెట్ పై ఉన్న క్రేజ్ ను క్యాష్ చేసుకునేందుకు మ్యాచ్లపై పందాలు వెళ్తున్నారు. ఏరోజుకారోజు వివిధ జట్ల మధ్య జరిగే మ్యాచ్ కు పెద్ద మొత్తంలో బెట్టింగ్ జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయి. జిల్లా కేంద్రంతో పాటు పాల్వంచ మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, బూర్గంపాడు మండలం తదితర ప్రాంతాల్లో మ్యాచ్ ప్రారంభానికి మునుపు ఫలానా జట్టు గెలుస్తుందనే ముందుగానే బెట్టింగ్లు కాస్తున్నారు. అర్ధరాత్రి 11:00 మ్యాచ్ ముగిసిన తర్వాత ఫలితం రాగానే గెలుపోటముల ఆధారంగా నగదు బదిలీ జరుగుతుంది. ఈ వ్యసనానికి బానిస గా మారి యువకులు తమ వద్ద ఉన్న నగదు తో పాటు బైక్ లు ఇతర వస్తువులను సైతం తాకట్టు పెట్టి ఏ గేమ్ ఆడుతున్నారు. మరి కొందరు ఈ బలహీనతను వదులుకోలేక దొంగతనాలకు సైతం పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. పది,ఇంటర్, డిగ్రీ విద్యార్థులు ఎక్కువగా ఆకర్షితులు అవుతున్నట్లు సమాచారం. ఈ బెట్టింగ్ నిర్వహించే నిర్వాహకులు అత్యంత చాకచక్యంగా పోలీసులు వారికి ఏ మాత్రం అనుమానం రాకుండా వ్యవహరిస్తున్నారు. సెల్ ఫోన్, ల్యాప్ ట్యాప్, కంప్యూటర్ల ద్వారా ఈ తతంగాన్ని పర్యవేక్షిస్తున్న ట్లు చెబుతున్నారు. ప్రస్తుతం సీజన్ జట్ల మధ్య మ్యాచ్ లో ఆసక్తికరంగా సాగుతున్నాయి. పేకాట,బ్రాకెట్, మట్కా వంటి జూదాల సరసన ఐపీఎల్ మ్యాచ్లు కూడా చేరిపోయాయి. పోలీసులు పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేయడం వల్ల ఇది దందాను అరికట్టవచ్చునని ద్వారా యువత పెడదారి పట్టకుండా కాపాడవచ్చు అని నిపుణులు అంటున్నారు. తల్లిదండ్రులు కూడా ఈ సీజన్లో తమ పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించి ఈ వ్యసనానికి దూరంగా ఉండేలా చూడాలని, అవసరమైతే పోలీస్ కౌన్సిలింగ్ తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లోని యువత ఫోన్ల ద్వారా వాట్సాప్ ద్వారా బెట్టింగులు పెట్టి మ్యాచ్ అయిపోయిన అనంతరం నగదు చేతులు మారుతున్నాయని యువత అప్పులు పాలవుతున్నారు. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్లకు ఈ స్థాయిలో నగదు చేతులు మారితే రానున్న రెండు వారాల్లో క్వార్టర్ ఫైనల్స్, సెమి ఫైనల్స్, ఫైనల్ వంటి మ్యాచ్ లు జరుగుతున్నందున పోలీస్ శాఖ మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ బెట్టింగ్ లకు పాల్పడుతున్న వారి చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు. ఆన్లైన్ సెంటర్లకు వెళ్లి క్రికెట్ బెట్టింగ్ లో పాల్గొంటున్నా వారిపై అధికారులు స్పందించి ఆన్లైన్ బెట్టింగ్లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## విజిల్ కొడితే.... అక్రమాల ఆట కట్టినట్టే

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు సీ విజిల్ యాప్ను తీసుకు వచ్చింది. దీని ద్వారా దేశంలో ఏ మూలన ఉన్న పౌరుడు అయినా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించారు.

### సి-విజిల్ యాప్ అంటే ఏమిటి..?

సీ విజిల్ యాప్. దీని గురించి మీరు విన్నారా. ఎన్నికల సమయంలో ఎన్నికల అధికారులు ఈ సి-విజిల్ యాప్ గురించి అవగాహన కల్పిస్తూ ఉంటారు. ఇంతకీ ఈ సీ విజిల్ యాప్ అంటే ఏంటి. దీని ద్వారా ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలను ఎన్నికల సంఘం ఎలా అరికడుతుంది. పౌరులు ఈ సీ విజిల్ యాప్ ద్వారా ఎలా ఫిర్యాదు చేయాలి. ఫిర్యాదు చేసిన తర్వాత ఎంత సమయానికి అధికారులు చర్యలు చేపడతారో తెలుసుకుందాం... ఈ సీ విజిల్ యాప్ ద్వారా దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు తన ముందు జరిగే ఎన్నికల ఉల్లంఘనలు, అక్రమాలను నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఓటర్లను మభ్య పెట్టేందుకు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ను ఉల్లంఘించడం, అభ్యర్థుల దుష్ప్రవర్తన పై ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చు. వాటికి




సంబంధించిన ఫోటోలు, వీడియోలను తీసి సీ విజిల్ యాప్లో అప్లోడ్ చేస్తే.. ఎన్నికల అధికారులకు చేరుతుంది. ఈ ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల సంఘం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారు.

### ఎలా ఫిర్యాదు చేయాలి

మన దగ్గర ఉన్న స్మార్ట్ఫోన్లో గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్ నుంచి సీ విజిల్ యాప్ను డౌన్లోడ్ చేయాలి. అందులో మన వివరాలతో లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఎక్కడైనా డబ్బు, మద్యం, గిఫ్ట్లు పంపిణీ గానీ.. సరఫరా గానీ జరిగినట్లు గుర్తిస్తే.. వాటిని రహస్యంగా సెల్ఫోన్లో ఫోటోలు తీయాలి. వాటిని సీ విజిల్ యాప్లో అప్లోడ్ చేసి వివరాలు వెల్లడించాలి. 2 నిమిషాల నిడివి ఉన్న వీడియోలను కూడా అప్లోడ్ చేసే అవకాశం ఉంటుంది. ఫోటోలు, వీడియోలు అప్లోడ్ చేసే సమయంలో సెల్ఫోన్లో జీపీఎస్ ఆన్ చేసి ఉండాలి. అభ్యర్థులు, స్థానిక నాయకులు ఎవరైనా వచ్చి తమ పార్టీకే ఓటు వేయాలని డబ్బులు పంచేందుకు ప్రయత్నించినా ఫిర్యాదు చేయవచ్చు. అంతేకాకుండా రాజకీయ పార్టీలకు చెందిన నేతలు ఎవరైనా ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీల్లో విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసినా ఫిర్యాదు చేయొచ్చు.


### ఫిర్యాదు వెళ్లిన 100 నిమిషాల్లోనే చర్యలు

సీ విజిల్ యాప్ ద్వారా పంపిన పంపిన ఫోటోలు, వీడియోలు నేరుగా కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్లకు చేరుతాయి. జీపీఎస్ ద్వారా మనం ఉన్న లొకేషన్ను ఎన్నికల సంఘం అధికారులు ట్రాక్ చేస్తారు. ఇక ఆ ఫిర్యాదు నుంచి ఆ లొకేషన్ నుంచి డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్కు వెళ్తాయి. వాటిని ఆ లొకేషన్కు దగ్గరలో ఉండే ఎన్నికల బృందాలకు సంబంధిత అధికారులు పంపిస్తారు. వెంటనే ప్రత్యేక అధికారులు తమ బృందంతో రంగంలోకి దిగి అక్రమాలను అడ్డుకుంటారు. ఇప్పటివరకు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయని.. వాటిపై చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇక మనం సీ విజిల్ యాప్ నుంచి ఫిర్యాదు జరిగిన వెంటనే 100 నిమిషాలలోపే ఈ ప్రక్రియ అంతా జరుగుతుంది. సీ విజిల్ యాప్లో ఫిర్యాదు చేసిన వెంటనే మన మొబైల్ నంబర్కు ఒక యూనిక్ ఐడీ వస్తుంది. ఆ ఐడీ ద్వారా తర్వాత మనం ఇచ్చిన ఫిర్యాదు ఏ దశలో ఉంది. ఆ ఫిర్యాదుపై ఎన్నికల సంఘం అధికారులు ఏ రకమైన చర్యలు చేపట్టారు అనేది తెలుసు కోవచ్చు. అయితే ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదులు చేసేవారిపై ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎలాంటి దాడులు చేయకుండా ఫిర్యాదు చేసిన వారి వివరాలను ఎన్నికల సంఘం అధికారులు గోప్యంగా ఉంచుతారు.

# అంగరంగ వైభవంగా జరిగిన కోండ్రు వెంకటేశ్వర్లు (కెవిసార్) పదవీ విరమణ

**బూర్గంపహాడ్, మార్చి 31, ప్రజాజ్యోతి**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో కే వెంకటేశ్వర్లు సత్కారం ఘనంగా జరిగిందిఅనేకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పూర్వపు విద్యార్థులు ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనే టీచర్స్ పాత్రికేయులు స్నేహితులు రక్తసం బంధులు చేయూత ట్రస్ట్ సభ్యులు గ్రామంలోని పెద్దలు అతిధులు అనేకులు పాల్గొని ఈ యొక్క పదవి విరమణ సత్కార్యంను ఘనంగా జరిగించారు సుమారు నాలుగువేల పైచిలుకు ఈ కార్యక్రమంలో పాల్గొని అనేకులు కొండ్రు వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంలో కొండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఆహ్వానాన్ని మన్నించి పదవి విరమణ కార్యక్రమానికి వచ్చి సత్కరించిన ప్రతి ఒక్కరికి ఆనందభాష్పాలను వెల్లడిపరిచారు తన కంటే ముందుగా తనకి విద్యాబుద్ధులు నేర్పించిన తనను ఉన్నత స్థానంలో తీర్చిదించినటువంటి తన గురువు గారికి



మొదటిగా సత్కరించటం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు ఇదే గ్రామంలో పుట్టి పెరిగి టీచరుగా హెడ్మాస్టర్ గా చేసి ఇదే గ్రామంలో సత్కారం చేసుకోవటం తను ఊహించిన దానికంటే ఎక్కువ మంది వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.

# ఇసుక లారీని పట్టుకున్న పోలీసులు



**బూర్గంపహాడ్, మార్చి 31, ప్రజాజ్యోతి**

మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని ఎస్ఐ సుమన్ శనివారం రాత్రి పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్ఐ సుమన్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మోరంపల్లి బంజర గ్రామంలో ఓ స్టాక్ పాయింట్ వద్ద అక్రమంగా ఇసుకను లారీలో తరలిస్తున్నారనే సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని పట్టుకుని, లారీని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. కాగా లారీకి డిడి ఉందని సదరు లారీకి సంబంధించిన వ్యక్తులు పోలీస్ స్టేషన్ వచ్చి ఎస్ఐ సుమన్ చూపించారని తెలిపారు. లారీని తహసీల్దార్కు హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# బ్రిలియంట్‌లో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు

**బూర్గంపహాడ్, మార్చి 31, ప్రజాజ్యోతి:**

స్థానిక సారపాక బ్రిలియంట్ స్కూల్, కాలేజ్ నందు 19వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు , ఐ ఎన్ టి యు సీ లీడర్ మారం వెంకటేశ్వర రెడ్డి, స్థానిక కాంగ్రెస్ లీడర్లు మరియు సీనియర్ జర్నలిస్ట్ నెహ్రూ కప్ ఫౌండర్ శ్రీ వెంకట బాలయోగి, సంఘ సేవకులు గాదె మాధవ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల యాజమాన్యం మరియు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, ఒలంపియాడ్ , ఎస్ఎఫ్ఐ చెకుముకి వంటి పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎమ్మెల్యే గారిచే సన్మానం చేపించడం



జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడి తో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాలకు దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించి వారిని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని అనునిత్యం బి ఎన్ ఆర్ కృషి చేస్తూనే వారిని సంస్కృతి సంప్రదాయాలకు తగినట్టుగా తయారు చేయడంలో ముందుంటారన్నారు. పిల్లలు క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు కెరీర్లో సక్సెస్ అవ్వాలంటే విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అందుకు బ్రిలియంట్ విద్యాసంస్థ విభిన్నమైన పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేస్తూ వారిని యూనివర్సిటీ స్థాయిలో ప్లేస్మెంట్ ఉన్న కాలేజీలో ను సీట్లు సాధించేలా చేయడం మనందరం గర్వించ దగ్గ మరో గొప్ప విషయంగా చెప్పుకోవాలి. మన ఏజెన్సీలో విద్యార్థులకు ఇలాంటి గొప్ప అవకాశాలు కల్పిస్తూ వారిని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నందుకు గర్వంగా ఉందంటూ బి ఎన్ ఆర్ ని ఎంతగానో ప్రశంసించారు . ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం. వెంకటేశ్వర్లు గారు, ఐ ఎన్ టి య సీ లీడర్ మారం వెంకటేశ్వర్ రెడ్డి , స్థానిక కాంగ్రెస్ లీడర్లు ,సంఘ సేవకులు గాదె మాధవ రెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ శ్రీ వెంకట బాలయోగి , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాల్గొన్నారు.

# పలు శుభకార్యములలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**అశ్వారావుపేట, మార్చి 31, ప్రజాజ్యోతి:**

మండలంలోని పలు శుభకార్యాలలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అశ్వారావు పేట పట్టణంలోని సూర్యపబ్లిక్ స్కూల్ లో పాత్రికేయ మిత్రుడు దామెర అయ్యప్ప(బాబి) సాయిలక్ష్మి వివాహ రిసెప్షన్ కి హాజరైన ఆయన ఆ దంపతులకు నూతనవస్త్రాలు అందించి ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లికార్జునరావు, బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శత్యవరపుసంపూర్ణ,చందా కుమార స్వామి, మోహన్ పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### - వామపక్ష నేతల డిమాండ్

**ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:**



మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వామపక్ష నేతలు ముదిగొండ రాంబాబు, నుపా భాస్కర్, నరాటి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వామపక్ష పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలాలను ఆక్రమించి, భావనాలు నిర్మించారని, ఆక్రమణదారులు చిరు వ్యాపారుల పేరుతో రోడ్డు విస్తీరణ పనులకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. అభివృద్ధికి పాటు పడాలని కోరిన వామపక్ష నేతల మాటలను వక్రీకరించి, అభివృద్ధికి ఆటంకంగా మారి, కబ్జా దారులకు మద్దతిస్తున్న రాజకీయ మేధావుల తీరును వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అభివృద్ధిని కాదని ఆక్రమణదారులకు మద్దతిస్తున్న వారి వైఖరిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఒకరి ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను తాకట్టు పెట్టడం తగదన్నారు. నిబందనల ప్రకారం ఆర్ అండ్ బి అధికారులు నిస్వార్థంగా పనిచేసి ఆర్ అండ్ బి స్థలాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, సిపిఎం నాయకులు వుకంటి రవికుమార్, అనుమాల సాయి, నిమ్మల మధు, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతం





**పినపాక, మార్చి 31, ప్రజాజ్యోతి**

పొంగులేటి స్వరాజ్యం రాఘవ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం, పోతిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ఉచిత మెగా వైద్య శిబిరంలో దాదాపు 400 మంది రోగులకు డాక్టర్లు షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. మారుమూల ప్రాంతాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి కిమ్స్ హాస్పిటల్ యజమాన్యాన్ని పినపాక మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ భీమ్ రెడ్డి బాబు రెడ్డి, చావా శివరామకృష్ణ, హాస్పటల్ సిబ్బంది మార్కెటింగ్ టీం తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిన మున్సిపాలిటీ

**ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:**

ప్రాపర్టీ టాక్స్ వసూల్ లో సిడియంఏ విధుల చేసిన జాబితాలో ఇల్లందు మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో 94. 82 శాతంతో 2వ స్థానంలో నిలిచిందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ 100 శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. పంపు బిల్లులు కూడా ఆన్లైన్ చేసి ప్రతినెల బిల్లులు వచ్చే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంపు



బిల్లులు కూడా సకాలంలో చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలన్నారు. నిర్బద్ధతో పనిచేసి టాక్స్



| Sl.No | Name of the ULB | Demand | Collection | Balance | % of Collection |
|---|---|---|---|---|---|
| 1 | Sircilla | 5.56 | 5.49 | 0.07 | 98.73% |
| 2 | Yellandu | 1.90 | 1.80 | 0.10 | 94.82% |
| 3 | Waddepalle | 0.89 | 0.84 | 0.05 | 94.44% |
| 4 | Huzurabad | 2.50 | 2.36 | 0.15 | 94.05% |
| 5 | Gajwel Pragnapur | 3.99 | 3.74 | 0.25 | 93.83% |
| 6 | Ieeja | 1.46 | 1.37 | 0.09 | 93.74% |
| 7 | Jammikunta | 3.05 | 2.85 | 0.20 | 93.45% |
| 8 | Devarakonda | 2.35 | 2.17 | 0.18 | 92.26% |
| 9 | Korutla | 4.27 | 3.92 | 0.35 | 91.90% |
| 10 | Narsapur | 3.17 | 2.91 | 0.27 | 91.59% |

PROPERTY TAX-I 2023-24 (BOTTOM 10 ULBs) - % of collection - 30.03.2024

| Sl.No | Name of the ULB | Demand | Collection | Balance | % of Collection |
|---|---|---|---|---|---|
| 1 | Zaheerabad | 16.70 | 5.66 | 11.04 | 33.87% |
| 2 | Nalgonda | 44.53 | 17.51 | 27.02 | 39.32% |
| 3 | Nakrekal | 6.14 | 2.55 | 3.59 | 41.54% |
| 4 | Jalpally | 12.97 | 5.42 | 7.55 | 41.80% |
| 5 | Miryalaguda | 20.36 | 8.91 | 11.45 | 43.76% |
| 6 | Tandur | 8.67 | 3.98 | 4.69 | 45.90% |
| 7 | Mahaboobnagar | 41.59 | 19.15 | 22.44 | 46.05% |
| 8 | Bhainsa | 5.91 | 2.80 | 3.12 | 47.29% |

వసూలు చేసిన బిల్ కలెక్టర్లు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# డాక్టర్ తిరుపతిరావు సేవలు మరువలేనివి





**మణుగూరు, మార్చి 31, ప్రజాజ్యోతి**

డాక్టర్ తిరుపతిరావు చనిపోయిన ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ తిరుపతిరావు సంతాప సభను కిన్నెర కల్యాణ మండపంలో నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బి అయోధ్య మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో డాక్టర్ గా విశిష్ట సేవలు అందించారని, వైద్యం అందించే వారిని, రాత్రి వేళలో అప్పట్లో ప్రజలకు వైద్యం అందించే వారిని, ప్రజలకు అందుబాటులో ఉండేవారని, చిన్న వయసులో వారు మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఎక్కడున్నా వారి ఆత్మ శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని వారికి అండగా మేము ఉంటామని వారు భరోసా కల్పించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, జక్కుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# గండి యాదన్న మృతి తీరని లోటు

**ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:**

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సీనియర్ జిల్లా నాయకుడు గండి యాదన్న అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. యాదన్న మృతి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పేర్కొన్నారు. ఆదివారం గండి యాదన్న అంతిమ యాత్రలో పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ యాదన్న ఇల్లందు ప్రాంతంలో అనేక ప్రజా పోరాటాలు నిర్వహించారని బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణంలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ఆయన ప్రభుత్వ ఉద్యోగాలను వదిలివేసి గిరిజనులు పేదల సమస్యల పరిష్కారం కోసం విప్లవబాట పట్టారన్నారు. నిత్య నిర్బంధాలు, అరెస్టులు, జైలు జీవితాలను ఎదుర్కొని ప్రజా ఉద్యమాన్ని కాపాడాడని, ఆయన పాటలు, కవితలు, నాటికలు రాయడం, నటించడం, పాడటంతో బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. నేడు భారతదేశంలో ఫాసిస్ట్ ప్రమాదం పెరుగుతున్న ఈ కాలంలో యాదన్న లాంటి త్యాగజీవులు అమరులవ్వడం బాధాకరమన్నారు. తోటి విప్లవ పార్టీ నాయకులు యాదన్నకు ఎన్డి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అవునూరి మధు, తుపాకుల నాగేశ్వరరావు, సీతారామయ్య, రాసుద్దీన్, రామ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియల్, జీవి భద్రం, సిపిఎం, సిపిఐ నాయకులు ఎస్ఏ నబి, ఆలేటి కిరణ్, దేవరకొండ శంకర్, నాగయ్య, బిజెపి నేతలు కొల్లి సంజీవరెడ్డి, రేవల్ల నాగరాజు, టిఆర్ఎస్



నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె. రంగయ్య, రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, గుమ్మడి నర్సయ్య, చిన్న చంద్రన్న, గోకినపల్లి వెంకటేశ్వరరావు, నాయిని రాజు, మాచర్ల సత్యం, జాటోతు కృష్ణ, యదలపల్లి సావిత్రి, రేసు సుభాష్ చంద్రబోస్, యాకూబ్ షావలి, పృథ్వి, సంధ్య, కిరణ్, కోటయ్య, బండారి సత్యం, రాకేష్, రామయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పులి సైదులును పరామర్శించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:**

ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకొని వచ్చిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులి సైదులును ఆదివారం ఎమ్మెల్యే కోరం కనకయ్య వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల కొంత జాగ్రత్త వహించాలని సూచించారు. పులి సైదులు త్వరగా కోలుకొని రాజకీయాల్లో చురుకైనా పాత్ర వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, యంపిటిసి పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, నాయకులు మడుగు సాంబ మూర్తి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో గురువు పాత్ర కీలకం



**బూర్గంపహాడ్, మార్చి 31, ప్రజాజ్యోతి**

మొరంపల్లి బంజర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం కొండ్రు వెంకటేశ్వర్లు పదవి విరమణ సన్మాన సభ లో ఆదివారం దంపతులను జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోను సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు, అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా బాధ్యత కలిగిందని అన్నారు, ఉపాధ్యాయుడు ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా వృత్తి నిర్వహణలో రాజీ లేకుండా పనిచేస్తాడని తెలిపారు, ఎవరికైనా వారు అందించిన సేవలు గుర్తింపు నిస్తాయన్నారు పదవి విరమణ అనంతరం వారి జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మం లో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల రామ కొండారెడ్డి గంగుల చంద్రశేఖర్ రెడ్డి మూల వెంకటరెడ్డి దుగ్గిరెడ్డి బాల నారా యణ రెడ్డి నేస్తం ట్రస్ట్ సభ్యులు సంకా సురేష్ స్థానిక గ్రామస్తులు ఉపాధ్యా యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటి దూలం మీద పడి బాలుడు మృతి

**మణుగూరు రూరల్, మార్చి 31, ప్రజాజ్యోతి**




మణుగూరు మండల పరిధిలోని బుగ్గ గ్రామపంచాయతీ ఖమ్మం తోగు గ్రామంలో ఇంటిదూలం మీద పడి బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో జరిగింది. బండ్ల కొమరయ్య కుమారుడైన బండ్ల సాయి హర్ష (7) అనే పిల్లవాడు మామిడి చెట్టు కింద స్నేహితులతో ఆడుకుంటుండగా బండ్ల నాగేశ్వరరావు అనే అతను ఇల్లు కట్టుకోవడానికి అదే మామిడి చెట్టు కింద ఇంటి దూలాలు చెక్కే పని చేసుకుంటున్న సమయంలో నాగేశ్వరరావు చెక్కిన దూలం కర్రను ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా పక్కకు పడేస్తుండగా దూలం కర్ర అక్కడే మామిడి చెట్టు కింద ఆడుకుంటున్న బండ్ల సాయి హర్ష అనే బాలుడు పై పడి బలమైన గాయం అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయిన పిల్లవాడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్య వైశ్యుల అభ్యున్నతే తమ లక్ష్యం

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:మార్చి 31, ప్రజాజ్యోతి*




ఆర్య వైశ్యుల అభ్యున్నతే తమ లక్ష్యమని ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు చారుగుల్ల శ్రీనివాస్ కోరారు.. ఆదివారం భద్రాచలం పట్టణంలోని జీయర్ మఠం నందు జిల్లా ఆర్యవైశ్య మహాసభ చతుర్ధ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాటాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్ష ఎన్నికలు 2024 ఏప్రిల్ నెలలో నిర్వహిస్తామని తెలిపారు. గత 2 సంవత్సరాల కాలంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ద్వారా చేసిన విద్యా, వైద్య, వివాహా, ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు, బీద ఆర్యవైశ్యులకు భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ కృష్ణమూర్తి సహకారంతో రూ. 50 వేల వ్యక్తిగత రుణాలను తక్కువ వడ్డీతో మంజూరు చేయడం జరిగిందన్నారు. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క మండలం, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులకు మహాత్మా గాంధీ వర్ధంతి జయంతి పొట్టి శ్రీ రాములు వర్ధంతి, జయంతి, వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం జయంతి ఉత్సవాలు జరిపించే విధంగా దిశా నిర్దేశం చేస్తూ, కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించే విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవా కార్యక్రమాల్లో ముందుందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ నూతన, మాజీ మండల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కోశాధికారులకు సన్మాన కార్యక్రమం, జిల్లా మహాసభ మహిళా విభాగ్, యువజన సంఘ సభ్యులను దుశ్శాలువా, శ్రీ సీతా రామచంద్ర స్వామి ప్రతిమలతో సన్మానించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోశాధికారి పల్లెర్ల చంద్రశేఖర్, చింతల వినోద్ కుమార్, యశోద రామచంద్రరావు, ప్రథమ ఉపాధ్యక్షులు చారుగుల్ల వెంకట నాగభూషణం, వందనపు సత్య నారాయణ, మహంకాళి గోపాలకృష్ణ, గుడుమాసు సత్యనారా యణ, సంక కృష్ణార్జున్ రావు, చారు గుల్ల రమేష్, ఉడత నగేష్ కుమార్, సముద్రాల అనిల్ కుమార్, పెనుగొండ సంతోష్, రేపాక రామారావు, ఉప్పుటూరి రాధాకృష్ణ, కోటగిరి సత్యనారాయణ, మేడిచర్ల సత్యప్రసాద్, చవ్వా జై శంకర్, రేపాక శ్రీహరి, జిల్లా యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు సూరే వెంకట చెంచు సుబ్బారావు, సంకా కృపాకర్, నాళ్ళ సాయిబాబు, మహిళా విభాగ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు పెండ్యాల రోజా లక్ష్మి, మిర్యాల నాగ శ్రీలత, చారుగుళ్ళ పుష్పవతి, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

# కేటీసీ లారీలు, టిప్పర్ల సమస్యలను పరిష్కరించాలి



*టేకులపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:*

కేటీసీ ప్రభావిత ప్రాంతాల లారీలు, టిప్పర్ల సమస్యలపై సింగరేణి సీఎండీ దృష్టి సారించి సమస్యను పరిష్కారించాలని కోయగూడెం లారీ, టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. నరసింహారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోయగూడెం ఉపరితల గని ఏర్పడిన నాటి నుంచి భూనిర్వాసితులు, ప్రభావిత ప్రాంతాల ప్రజలు, ఇల్లందుకు చెందిన సింగరేణి ఉద్యోగుల పిల్లలు కోయగూడెం నుంచి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా కోసం లారీలు, టిప్పర్లను కొనుగోలు చేయడం వల్ల వందలాది కుటుంబాలు జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేటీసీ నుంచి ఇల్లందు బొగ్గు రవాణా కోసం సింగరేణి యాజమాన్యం గ్లోబల్ టెండర్ల పేరుతో నిర్దిష్ట ధరను విదించి టెండర్లను పిలువగా కార్పొరేట్ కాంట్రాకర్ తక్కువ దరకు టెండర్ ను చేజిక్కించుకోవడం వలన కెటిసిని నమ్ముకున్న వందల కుటుంబాలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బాడి లారీ రాష్ట్ర యూనియన్ సెక్రటరీ మౌలానా, టిప్పర్ లారీ యూనియన్ నాయకులు వెంకట్, చిట్టి బాబు, గుర్రం రామారావు, లక్కీనేని శ్యామ్ బాబు, శ్రీను, సురేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి : ఎస్పీ రోహిత్ రాజు





*కొత్తగూడెం క్రైమ్, మార్చి 31, ప్రజాజ్యోతి*

కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా ఆదివారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని పిఆర్ ఫంక్షన్ హాల్ నందు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు విచ్చేసి మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖలో నిజాయితీగా భాద్యతతో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న ఏఎస్ఐ ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. తన శేష జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా జీవించాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయటం గొప్ప వరమని అన్నారు. నిబద్ధత, బాధ్యతతో విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఏఎస్ఐ ప్రసాద్ క్రమశిక్షణతో పోలీస్ శాఖకు అందించిన సేవలను, ఆయన పనితీరును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే తమను సంప్రదించవచ్చని అన్నారు. అనంతరం ఆయనను శాలువాలు, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిఐలు నాగరాజు, వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, రమేష్, ఇంద్రశేనా రెడ్డి, ఎస్సైలు రమణా రెడ్డి, ప్రవీణ్, ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ పనులకు వెళ్లిన బాలుడు మృతి

*ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:*



కరెంట్ పనుల వెళ్లి కరెంట్ షాక్ తో బాలుడు మృతి, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 13 మందిని ఈ నెల 17న ఒక గుత్తేదారు కడప జిల్లా పులివెందుల సమీపంలో నూతనం గా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనుల తీసుకువెళ్లాడు. ఆదివారం పని ప్రదేశంలో విద్యుత్తు లైన్ లాగుతుండగా ఒక్కసారిగా విద్యుత్తు సరఫరా అవ్వడంతో స్తంభం పై ఉన్న పెనుబల్లి సాగర్, ఈసం రాము లకు కరెంట్ షాక్ తగిలి స్తంభం పై నుంచి క్రింద పడిన అల్లిగుంపు గ్రామానికి చెందిన సాగర్ 17 సంఘటన స్థలంలో నే మృతిచెందగా, జగన్నాధపురం గ్రామానికి చెందిన ఈసం రాము పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

# ప్రాణాలు కాపాడడం కోసమే జీవితాన్ని త్యాగం చేసిన డాక్టర్ తిరుపతిరావు

## - సిఐటియు రాష్ట్ర నాయకులు రాజారావు

*మణుగూరు, మార్చి 31, ప్రజాజ్యోతి*




రోజురోజుకు అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు మరణిస్తున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు)రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజారావు అన్నారు. ఆదివారం కిన్నెర కల్యాణ మండపంలో ప్రజా వైద్యుడు డాక్టర్ తిరుపతిరావు సంస్మరణ సభ సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు అడవులు అంతరించిపోవడం వాతావరణం సమతులత దెబ్బతింటుం దన్నారు అడవులు వేగంగా అంతరించిపోవడంతో కర్బన ఉద్గరాలు శాతం వాతావరణం లో విపరీతంగా పెరుగుతుందన్నారు సింగరేణి ఉపరితల గనులలో భారీ వాహనాల ద్వారా విడుదల విడుదల అయ్యే కార్బన్ మోనాక్సైడ్, సబ్ క్రెటికల్ ద్వారా భద్రాద్రి పవర్ ప్లాంట్ మండించే బొగ్గు ద్వారా విష వాయువులు విడుదల వల్ల పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యల పై తీవ్ర దెబ్బతీస్తున్నాయన్నారు. ఇటీవల కాలంలో అధిక సంఖ్యలో ప్రజలు అంతు చిక్కని మెదడు సంబంధించిన జబ్బులతో బాధపడుతున్నారని అన్నారు. ఆస్ట్రేలియా దిగుమతి అయ్యే బొగ్గు విషపూరిత మైందన్నారు. భవిష్యత్ కాలంలో వాతావరణ మరింత విషపూరితం కానున్న దని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆర్థిక పరిస్థితిని గమనించి వైద్యం నిర్వహించే వారే ప్రజా వైద్యులు అన్నారు వైద్యం పేరుతో కోట్లు సంపాదించే వారు ఉన్నారు కానీ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ సాధారణ వారు ప్రజల గుండెల్లో నిలిచిపోతారని తెలిపారు. అనంతరం నెల్లూరి నాగేశ్వరావు మాట్లాడుతూ డాక్టర్ తిరుపతిరావు ఈ ప్రాంతంలో చేసిన వైద్య సేవల గురించి కొనియాడారు. దేశవ్యాప్తంగా ఫాసిస్ట్ భావజాలంతో ప్రజలను రెచ్చగొడుతున్న బిజెపి కి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తున్న వామపక్షాలకు అండగా ఉండే డాక్టర్ తిరుపతిరావు లేని లోటు తీర్చలేనిది అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య చారి మాట్లాడుతూ డాక్టర్ వృత్తి సంపాదన కోసం కాకుండా ప్రజల ప్రాణాల కోసం కాపాడడం ఉపయోగించిన తిరుపతిరావు నిజమైన ప్రజా వైద్యులు అన్నారు. అన్ని సమయాలలో ప్రజలకు అందుబాటులో ఉన్న డాక్టర్ అని కొనియాడారు. ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించే దేవుడు డాక్టర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ మహబూబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వాసిరెడ్డి తిరుపతిరావు కాంగ్రెస్ పినపాక నియోజకవర్గం కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు ఎంపీటీసీ కోటేశ్వరరావు కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు చెన్న కేశవులు, భువన స్వీట్స్ హెూటల్ యజమాని నీరజ, స్థానిక పెద్దలు ప్రజాప్రతినిధులు డాక్టర్ సేవలను కొనియాడారు. అతని కుటుంబానికి అన్నివేళల అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోడిశాల రాములు, దామల్ల లెనిన్ బాబు, సత్రపల్లి సాంబశివరావు, నంద ఈశ్వరరావు, పిట్టల నాగమణి, ములకల ఉత్తం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, డాక్టర్లు అధిక సంఖ్యలో పరిసర ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.